అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

విశాలాంధ్ర-నక్కపల్లి :మండలంలో గురువారం నల్లమట్టిపాలెం గ్రామానికి చెందిన నల్లమట్టి రాము (54) రాజయ్యపేట గ్రామంలో కల్లుపాక అనుమాన్పాదంగా మృతి చెందినట్లు స్థానిక ఎస్ఐ సన్నిబాబు తెలిపారు. ఈ మేరకు ఎస్ఐ ఇచ్చిన వివరాలు మేరకు నల్లమట్టిపాలెం గ్రామానికి చెందిన నల్లమట్టి రాము(54) తునిలో వ్యవసాయ కూలి పని చేసుకొని జీవిస్తున్నట్లు తెలిపారు. బుధవారం సాయంత్రం కూలి పని ముగించుకొని తిరిగి నల్లమట్టిపాలెం తన గ్రామానికి చేరుకొన్నట్లు తెలిపారు. రాముకు మద్యం సేవించే అలవాటు ఉండడంతో బయటకు వెళ్లి బుదవారం రాత్రికీ రాకపోవడంతో గురువారం ఉదయం మృతుడు కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాలు పరిశీలించగా రాజయ్యపేట గ్రామంలో కల్లుపాక వద్ద మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు కుటుంభ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సన్నిబాబు తెలిపారు.

గోవాడ సుగర్స్ వద్ద మహాధర్నా విజయవంతం చేయాలి

గ్రామగ్రామాన ప్రచార రథంతో రైతు సంఘాలు పిలుపు

విశాలాంధ్ర-చోడవరం/బుచ్చయ్యపేట : చోడవరం షుగర్ ఫ్యాక్టరీ వద్ద ఈ నెల 21న జరుగు మహాధర్నాకు కార్మికులు, రైతులు, వ్య.కా.లు ధర్నా జయప్రదం చేయవలసిందిగా చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో చెరకు రైతులను ప్రచార రథంతో కలసిన గోవాడ ఫ్యాక్టరీ పరిరక్షణ కమిటీ, ఏ.పి. రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ, రైతు సంఘం నేత రెడ్డిపల్లి మాట్లాడుతూ సహకార రంగంలో రాష్ట్రంలోని అన్నింట అగ్ర పదాన నిలిచిన గోవాడ సుగర్స్ మన ఫ్యాక్టరీ అని, కష్టకాలంలో మనమే కాపాడుకోవాలని నమ్మ బలికిన స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు, కూటమి నాయకులు నిద్రావస్థ నటిస్తూ, కార్మికులు కర్షకులను మోసం చేస్తున్నారని తెలియ జేశారు. లంచాలకు అలవాటు పడిన షుగర్ ఫ్యాక్టరీ ఎండి సాంకేతిక లోపాలు పేరుతో క్రషింగ్ నిలుపుదల చేస్తూ క్రషింగ్ తాత్సారం చేస్తున్నారని అన్నారు. గతంలో గోవాడ సుగర్స్ 5,00,000 ఎం. టి. పైగా క్రషింగ్ చేసేదని, ప్రస్తుతం 1,00,000 ఎం.టి. వరకు క్రషింగ్ చేయగలమని, రైతులను, కార్మికులను మోసం చేస్తున్నారని తెలిపారు. సకాలంలో కట్టింగ్ ఆర్డర్లు ఇవ్వకుండా ఫీల్డ్ సిబ్బంది పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలియజేశారు. అన్నింట లాభాల బాటలో ఉండే గోవాడ సుగర్స్ ను ప్రైవేటు పరం చేసేందుకు కార్మికులను కర్షకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారాని తెలిపారు. ఫ్యాక్టరీ ప్రైవేట్ పరం చేయాలని కూటమి ఎమ్మెల్యేలు, జనసేన నేతలు ఉవ్విళ్ళు ఊరుతున్నారని తెలిపారు. గౌరీ పట్నం, లక్ష్మీపురం, జన్నవరం, నరసయ్యపేట, గాంధీ గ్రామం తదితర గ్రామాల్లో ప్రచారం చేస్తూ రేపు జరుగు ధర్నాకు తరలి రావాల్సిందిగా పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కర్రి అప్పారావు, నాగిరెడ్డి సత్యనారయణ, శివ తదితరులు పాల్గొనారు.

బుచ్చయ్యపేట : గోవాడ షుగర్ ఫ్యాక్టరీ సమస్యల పట్ల ఈనెల 21న మహా ధర్నా నిర్వహిస్తున్నామని దీనికి మండలంలోని రైతులు కార్మికులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా రైతు సంఘం సభ్యులు ఎస్ వి నాయుడు మండల అధ్యక్షులు పినపాత్రని సాంబ శివరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గా వారు వడ్డాది బంగారు మెట్ట విజయరామరాజుపేట తది తర గ్రామాల్లో కర్ర పత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ గోవాడ షుగర్ ఫ్యాక్టరీ కాపాడుకుందాం గోవాడ షుగర్ ఫ్యాక్టరీ పరిరక్షణ పోరాట కమిటీ పిలుపుని జయప్రదం చేయాలని అన్నారు బుచ్చయ్య పేట మండలం వడ్డాది చెరుకు కాటా వద్ద రైతులతో మాట్లాడి రైతు కార్మికుల బకాయిలు వెంటనే చెల్లించాలని గోవాడ షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజా ప్రతినిధులు ఇద్దరు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ రైతులు, కార్మికుల బకాయిల చెల్లించాలని, ప్రభుత్వం ఫ్యాక్టరీ ఆధునికరణ కై నిధులు కేటాయించి ఆదుకోవాలని,

తక్షణమే ఫ్యాక్టరీ రిపేర్లకు 35 కోట్ల రూపాయలు విడుదల చేయాలని డిమాండ్లు ఫ్యాక్టరీని ఇక్కడ రైతాంగం ప్రజలు కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు దీని కోసమే ఈనెల 21వ తేదీన గోవాడ ఫ్యాక్టరీ వద్ద మహా ధర్నాకు పిలుపునివ్వడం జరిగింది. ఈ మహా ధర్నాలో రైతులు, కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ప్రభుత్వం, పాలకుల నిర్లక్ష్యంతో ఫ్యాక్టరీ పరిధిలోని రైతాంగం తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారని ఏ రోజు ఫ్యాక్టరీ ఆగిపోతుందో తెలియక తీసుకొచ్చిన చెరుకు ఎండకు ఎండి రికవరీ రాక రైతాంగం ఫ్యాక్టరీ నష్టపోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఏనాడు లేదని ఈ దృష్టికి కారణమైన విధానాలపై రైతాంగం పెద్ద ఎత్తున పోరాడాలని అన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే సీజనకు చెరుకు లేక ఫ్యాక్టరీ మూతపడే పరిస్థితి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ మూతపడితే ఈ ప్రాంతమంతా ఎడారిగా మారే ప్రమాదం ఉందని వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనే సహకారంగంలో నడుస్తున్న గోవాడ షుగర్ ఫ్యాక్టరీని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. రైతులు, కార్మికులు బకాయిలకై , ఆధునికరణకై ప్రభుత్వం తక్షణ సాయంగా 35 కోట్లు, ఆధునీకరణ కై 110 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ ఫ్యాక్టరీ లేకపోతే ఈ ప్రాంతంలో రైతులు, కార్మికులు రోడ్డున పడతారన్నారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాయకులు ఎస్ వి.నాయుడు రైతు సంఘం నాయకులు పి సాంబశివరావు అప్పలనాయుడు, వి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ రెల్లి కులానికి ఐదు శాతం రిజర్వేషన్ కేటాయించాలి

విశాలాంధ్ర-కే కోటపాడు : స్థానిక రెల్లి వీధిలో రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల అధ్యక్షులు వడ్డాది కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సీ రెల్లి కులానికి ఐదు శాతం రిజర్వేషన్ కేటాయించాలని ఎస్సీ వర్గీకరణలో రెల్లి కులస్తులకు తీరని అన్యాయం జరిగింది అన్నారు, ఎస్సీ వర్గీకరణ ద్వారా అయినా అన్ని రంగాల్లో అణగారిన రెల్లి కులానికి ఐదు శాతం రిజర్వేషన్ వాటా పెంచి సామాజిక సమన్యాయం చేస్తారని ఆశిస్తే ఒక శాతం మాత్రమే కేటాయించి అన్యాయం చేశారని వర్గీకరణ కమిషన్ మంత్రులు కమిటీ, మరోసారి పునరాలోచన చేసి రెల్లిలకు ఐదు శాతం రిజర్వేషన్ కేటాయించాలని, మాలలకు 6.5% మాదిగలకు 7.5% రిజర్వేషన్ కేటాయించి అభివృద్ధి నోచుకుని రెల్లిలకు 1 శాతం రిజర్వేషన్ మాత్రమే కేటాయించడం అన్యాయమని తమకు న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు సేపడతామని కోటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతి కోటేశ్వరరావు భూపతి త్రినాథ్ భూపతి అప్పలరాజు, వడ్డాది శ్రీను, వడ్డాది నరసింహమూర్తి, భూపతి గణేష్, భూపతి మోహన్ రావు, కోటయ్య పాల్గొన్నారు.

కేపీ అగ్రహారంలో తాగునీటి బోరుకు శంకుస్థాపన

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: మండలంలోని కేపీ అగ్రహారం గ్రామ పంచాయతీ పరిధిలో జొన్నపిల్లి వారు, సుంకరి వారి కలాల దగ్గర స్థానిక శాసనసభ్యులు రాజు ఆదేశాలతో స్థానిక ఎంపీటీసీ మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దేవర అప్పారావు, సీనియర్ నాయకులు అద్దూరి శ్రీను మరియు కూటమి నాయకులు వేసవికాలం దృష్టిలో పెట్టుకొని నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఎంపీటీసీ నిధుల నుండి, విశాఖ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ,ఎంపీపీ దాకావరపు నాగేశ్వరావు దేవి లను కోరగా,వారు బోరు మజూరు చేయడం జరిగిందని దీనికి మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దేవర అప్పారావు చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సీతా నాగరాజు . గ్రామ కూటమి సీనియర్ నాయకులు అద్దూరి శ్రీను, తూర్పు పాల సంగ అధ్యక్షులు తూరుబిల్లి కాసు,గౌరవ అధ్యక్షులు మొలి ఈశ్వరరావు, పదాల పెద్ద రమణ, తూరుబిల్లి పొండి అప్పారావు, తూరుబిల్లి పెదకాసు,2 వార్డ్ మెంబర్ రమణ అప్పారావు,8 వార్డ్ మెంబర్ నూకరాజు, జొన్నపిల్లి రాము, నాగేష్, అప్పారావు, ప్రసాదు, సుంకర మారాజు, అర్జున,గణేశు,బుజ్జి, కోన తాతబాబు, డొంక పెల్లి నూకరాజు, అద్దిపిల్లి అర్జున, ముచ్చుకర్ల సూరిబాబు, మరియు గ్రామ కూటమి నాయకులు పాల్గొన్నారు.

మీటర్ రీడర్స్‌కి ఉద్యగ భద్రత కల్పించి కనీస వేతనాలు ఇవ్వాలి :ఏఐటీయూసీ

విశాలాంధ్ర-అనకాపల్లి : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థ లో పనిచేస్తున్న మీటర్ రీడర్స్ కీ ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనాలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు డిమాండ్ చేసారు. మీటర్ రీడర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)ఆధ్వర్యంలో స్థానిక ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి దొరబాబు మాట్లాడుతూ డిస్కామ్స్ సీఎండిలు, అడిషనల్ సెక్రటరీ ఎస్క్రో అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని అదేశించిన ఇప్పటికి ఆ దిశగా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.సంస్థ అభివృద్ధికీ కష్టపడిన మీటర్ రీడర్స్ తప్పకుండా ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్స్ అందుబాటులోనికి రావడం వల్ల రీడర్స్‌కీ ప్రత్యామ్నాయ ఉపాధి సంస్థలో వారి అర్హతలు బట్టి ఇవ్వాలని దొరబాబు డిమాండ్ చేసారు.2019 నుండి ఇప్పటి వరకు మీటర్స్ రీడర్స్ ఒక్క పైసా కూడా జీతం పెంచకపోవడం చాలా దారుణమని విమర్శించారు.జిల్లా అధ్యక్షులు పి శంకరరావు కార్యదర్శి పి. తులసిరావు, బి శ్రీనివాసరావు మాట్లాడుతూ. 2019 నుండి ఇప్పటి వరకు ఒక్క రూపాయి వేతనాలు పెరగకపోయినా సంస్థ అభివృద్ధి కోసం పని చేశామన్నారు. మూడు డిస్కామ్స్ సీఎండీలు ఎస్క్రో అకౌంట్ వేతనాలు చెల్లించాలని ఆదేశాలు ఇచ్చిన కింద స్థాయి అధికారులు పట్టించు కోలేదని ఆరోపించారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కి తమ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కోరిబిల్లి శంకరరావు, అప్పలకొండ, నూకరాజు, పి వి రమణ, తులసిరావు, వి.రాజు, కె లోవరాజు, సత్యనారాయణ, వరాహ సంతోష్, శివ, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

డా. బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో వరల్డ్ ఓరల్ హెల్త్ డే వేడుకలు

విశాలాంధ్ర-సబ్బవరం : ప్రపంచ ఓరల్ హెల్త్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో గురువారం పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.రామకృష్ణ ఆధ్వర్యంలో వరల్డ్ ఓరల్ హెల్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రభుత్వ హాస్పటల్ డెంటల్ సర్జన్ డాక్టర్ విద్యాధరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె విద్యార్థులు అందరికీ నోటి పరిశుభ్రత గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు, సరైన పోషకాహార విలువల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో వెల్ఫేర్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్, డాక్టర్ కన్నం నాయుడు, సిహెచ్ఓ మరియు పీహెచ్సీ సిబ్బంది, గురుకుల పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పాతమల్లంపేట పంచాయతీలో రూ.68 లక్షలతో అభివృద్ధి పనులు

సర్పంచ్ గెడ్డం ఆదిలక్ష్మి, ఆనంద్

విశాలాంధ్ర-గొలుగొండ : రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సహకారంతో పాత మల్లంపేట పంచాయతీలు 68 లక్షల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని సర్పంచ్ గెడ్డం ఆదిలక్ష్మి ఆనంద్ తెలిపారు. గురువారం పాత మల్లంపేట పంచాయతీ పరిధిలో గల బుద్ధుడు పాడు, నిమ్మగడ్డ ఎం గదబపాలెం,, ఎన్ గదబ పాలెం గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు 30 లక్షల రూపాయలతో చేపట్టే పనులను సర్పంచ్ కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. అదేవిధంగా ఇప్పటికే 30 లక్షల రూపాయలతో హుకుంపేట భీమునిపట్నం , చిన్న హుకుంపేట, అంటి మానుజోళ్ళు గ్రామాల్లో సిమెంట్ రహదారులు నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సహకారంతో మరింత అభివృద్ధి చేసేందుకు తన శక్తివంతం లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గెడ్డం నానాజీ వార్డు మెంబర్లు బిడిజాన పోతురాజు, అద్దూరు బంగారమ్మ మజ్జి స్వాములు, రుత్తర సత్యనారాయణ మాకిరెడ్డి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

హిజ్రాపై అనుమానం, రెండవ వివాహం ఉద్దేశ్యం, ఆభరణల కోసమే హత్య : జిల్లా ఎస్పీ వెల్లడి

విశాలాంధ్ర-కశింకోట : హిజ్రాపై అనుమానం, నిందితుడు రెండో వివాహం పై వ్యామోహం, ఆభరణాల కోసమే నిందితుడు హిజ్రా దీపు ను హత్య చేసినట్లు అనకాపల్లి జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా వెల్లడించారు. ఈ మేరకు కసింకోట పోలీస్ స్టేషన్లో గురువారం విలేకరుల సమావేశంలో ఎస్పీ తూహిన్ సిన్హా మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా ఇరగవరం మండలం పొదలాడ గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్ ఆలియాస్ బన్నీ, హిజ్రా దీపుతో గత నాలుగు సంవత్సరాల నుండి సహజీవనం చేస్తున్నాడని చెప్పారు. బన్నీ ఇటీవల వేరే హిజ్రాతో అక్రమ సంబంధం పెట్టుకున్న నేపథ్యంలో దీపుకు బన్నీకి మధ్య గొడవలు జరుగుతున్నాయని అన్నారు. ఇంకా దీపు వేరే వారితో అక్రమ సంబంధం కలిగి ఉందని అనుమానం బన్నీకి కలిగిందని చెప్పారు. దీంతో హిజ్రా దీపుని హతమార్చాలని బన్నీ నాలుగైదు రోజుల నుండి పన్నాగం పన్నాడని తెలియజేశారు. ఈనెల 17వ తేదీన మునగపాక మండలం నాగులాపల్లి లో అద్దెకు నివాసం ఉంటున్న ఇంట్లో అతి కిరాతకంగా కత్తితో నరికి ముక్కలుగా చేసి హత్యకు పాల్పడ్డాడని చెప్పారు. బన్నీ ఈ హత్య విషయం బయటకు పొక్కకుండా ఉండేందుకు దీపు శరీరాన్ని భాగాలుగా వేరుచేసి కసింకోట మండలం బయ్యవరం బ్రిడ్జి వద్ద నడుము కింద భాగం రెండు కాళ్లు కుడి చెయ్యి భాగాలను, తాళ్లపాలెం వద్ద సాగర్ సిమెంట్ ఫ్యాక్టరీ పక్కన గల బ్రిడ్జి వద్ద మొండెం భాగాన్ని, అనకాపల్లి బైపాస్ రోడ్డు పై జంక్షన్ డైట్ కళాశాలవద్ద తల ఎడమ చేయి భాగాలను మూటలు కట్టి పడేసాడని చెప్పారు. విషయం తెలుసుకున్న పోలీసు అధికారులు 8 పోలీసు బృందాలను రంగంలోకి దింపి సిసి ఫుటేజ్ ఆధారంగా హత్య జరిగిన 24 గంటల్లోపు నిందితుడు దుర్గాప్రసాద్ ఆలియాస్ బన్నీని కసింకోట మండలం విస్సన్నపేట వద్ద అరెస్టు చేసినట్లు చెప్పారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులో నిందితుడు బన్నీకి త్వరితగతిన శిక్షపడేలా చర్యలు చేపట్టామని చెప్పారు. మృతి చెందిన హిజ్రా కుటుంబానికి పరిహారం అందించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హోం మంత్రి వంగలపూడి అనిత చర్యలు చేపట్టినట్లు ఎస్పి చెప్పారు. హిజ్రా దీపు హత్య కేసును త్వరితగతిన ఛేదించిన అనకాపల్లి డి.ఎస్.పి శ్రావణి, కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు, ఎస్సైలు మనోజ్ కుమార్, లక్ష్మణరావు, సిబ్బందిని ఎస్పి తుహీన్సిన్హా అభినందించారు.

రూ. 2 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర-మునగపాక: మండలంలో మూలపేట గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ. రెండు లక్షలతో మెయిన్ రోడ్డు నుండి శ్మశానవాటిక షెడ్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి గ్రామ సర్పంచ్ భీశెట్టి గంగ అప్పలనాయుడు శంకుస్థాపన చేశారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు టెక్కలి పరశురామ్, ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి, ఉపసర్పంచ్ మొల్లేటి దేవి చంద్ర,వార్డ్ మెంబర్లు ఆడారి సత్యనారాయణ,ఆడారి అమ్మాజీ, సన్యాసినాయుడు, మొల్లేటి గోవిందరావు,కాండ్రేగుల వరలక్ష్మి శ్రీనివాసరావు, కాండ్రేగుల నాని, ఎల్లపు హైమావతి నాయుడు, కూటమి నాయకులు అనకాపల్లి ఆవ కాలువ చైర్మన్ ఆడారి సన్యాసి నాయుడు, కాండ్రేగుల గాంధీ, భీశెట్టి నాగేశ్వరరావు, శరగడం నాగేశ్వరరావు, ఎల్లపు రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజులు బ్యాంకులు బంద్

వరుసగా నాలుగు రోజులు నిలిచిపోనున్న బ్యాంకు సేవలు

విశాలాంధ్ర-చోడవరం : బ్యాంక్ ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారం కోసం ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐ.బి.ఏ)తో జరిగిన చర్చలు విఫలమవడంతో బ్యాంక్ యూనియన్లు సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ నెల 24,25 తేదీల్లో రెండు రోజుల పాటు బ్యాంకు ఉద్యోగులు సమ్మెకు దిగనున్న ట్లు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్ (యు.ఎఫ్.బి.ఎ) ప్రకటించిన నేపథ్యంలో ఆర్థిక రంగం స్తంభించిపోనుంది. ఈ సమ్మెలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులతో పాటు ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకు సిబ్బంది కూడా పాల్గొనున్నారు. అయితే వచ్చే వారంలో బ్యాంకుల సమ్మె అయినప్పటికీ ముందు నుంచే అంటే మార్చి 22 నుంచే బ్యాంకు సేవలు నిలిచిపోనున్నాయి. మార్చి 22న నాల్గవ శనివారం, తరువాత ఆదివారం బ్యాంకులకు సెలవులు. ఆపై మార్చి 24, 25 (సోమ, మంగళవారం) బ్యాంకుల సమ్మె నేపథ్యంలో దాదాపు నాలుగు రోజుల పాటు బ్యాంకు సేవలకు అంతరాయం కలుగనుంది. అన్ని కేడర్లలో ఉద్యోగ నియామకాలు, వారంలో ఐదు రోజులు పని దినాలు తదితర న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ సమ్మెకు దిగినట్లు బ్యాంకు ఉద్యోగుల సంఘం తెలియజేశారు.

మంత్రి జనార్దన్ రెడ్డిని కలిసిన చైర్మన్ ప్రగడ

విశాలంధ్ర-అచ్యుతాపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డిని గురువారం అమరావతిలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యలమంచిలి నియోజకవర్గంలో రహదారులు పునర్నిర్మాణం, కొత్త రహదారుల నిర్మాణంపై చర్చించినట్లు తెలిపారు.

డాక్టర్ వైయస్సార్ ఏసిఏ విడిసిఎ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం పేరు మార్చడం దురదృష్టకరం

పెందుర్తి నియోజకవర్గ వైసీపీ నాయకులు గండి రవికుమార్

విశాలాంధ్ర-సబ్బవరం : విశాఖపట్నం మధురవాడ లో గల డాక్టర్ వైయస్సార్ ఏసిఏ విడిసిఎ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం పేరు మార్చడం దురదృష్టకరమని పెందుర్తి నియోజకవర్గం వైసీపీ నాయకులు గండి రవికుమార్ ఆరోపించారు. ఈసందర్భంగా గురువారం ఆయన స్వగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం వైయస్సార్ పేరుని తొలగించడం అన్యాయమని అన్నారు.ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ స్వయం ప్రతిపత్తి సంస్థ అని వైయస్సార్ పేరుని తొలగించడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు. వైయస్సార్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేసి ప్రజల గుండెల్లో సుస్థిరమైన పేరును ముద్ర వేసుకున్నారని అన్నారు. 2004 నుండి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్,108, జల ప్రాజెక్టులు, ఫీజు రియంబర్స్మెంట్లు వంటి ఎన్నో ఎన్నో పథకాలను ప్రజలకు అందించి ప్రజల గుండెల్లో సుస్థిరమైన పేరును సంపాదించారని,ఆ పేరును ఎవరు చెరపలేరని ఆయన స్పష్టం చేశారు. అలాగే వైయస్సార్ హయాంలో సబ్బవరంలో డిగ్రీ కాలేజీ, మారిటైం యూనివర్సిటీ, లా యూనివర్సిటీ, బాబు జగజ్జీవన్ రామ్ సుజల స్రవంతి వంటి ప్రాజెక్టులకు నాంది పలికారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి కృష్ణా జిల్లాను ఎన్టీఆర్ జిల్లాగా పేరు పెట్టి నిస్వార్ధ రాజకీయ నేత గా తన ప్రతిష్టను చాటుకున్నారని అన్నారు. క్రికెట్ స్టేడియం వైఎస్సార్ హయాంలోనే ఏర్పాటు అయిందని ప్రజలు గుర్తుపెట్టుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నేత యర్ల నాయుడు, గండి రవికుమార్ యువ సైన్యం తదితరులు పాల్గొన్నారు.

గొర్లవానిపాలెంలో 3పశువులు పాకలు, గడ్డివాము దగ్ధం

సుమారు రూ.10 లక్షలు ఆస్తి నష్టం

విశాలాంధ్ర-సబ్బవరం : మండల కేంద్రంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ శివారు గొర్లివానిపాలెంలో వ్యవసాయ పొలంలోని 3 పశువులు పాకలు, ఒక గడ్డివాము అగ్ని ప్రమాదానికి గురైయ్యాయి, అలాగే మామిడి, టేకు, సరుగుడు తోటలు కూడా దగ్ధమయ్యాయి. ఈమేరకు గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి గొర్లి అప్పలనాయుడుకి చెందిన ఒక పశువులు పాక, ఒక గడ్డివాము, గొర్లి సత్యం చెందిన ఓపశువుల పాక, గొర్లి నర్సిమూర్తి ఒక పశువులు పాక కాలి బూడిద అయ్యాయి. అలాగే గొర్లి సత్యం, కొటాన దేముడు, గండి బంగారయ్య ,గండి కృష్ణ, కొల్లి రమణ, గొర్లి సత్యనారాయ, గొర్లి కృష్ణమనాయుడు, గొర్లి నిలేశ్వరరావు లకు చెందిన మూడు ఎకరాల మామిడి, టేకు, సరుగుడు తోటలు దగ్ధమయ్యాయి. అయితే పాకలో పశువుల పాకలో ఉన్న పశువులకి ప్రమాదం తప్పిందని తెలిపారు. సుమారు 10 లక్షలు ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. ఈవిషయాన్ని అగ్నిమాపక శాఖ అధికారులకు స్థానిక ప్రజలు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న సిబ్బంది మంటలను ఆర్పివేశారని వైజాగ్ మర్రిపాలెం అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ ఏ చిరంజీవి తెలిపారు.అయితే అప్పటికే గడ్డివాము పశువుల పాకలు పూర్తిగా దగ్ధం అయ్యాయని తెలిపారు.

మహిళకు ఉపాధి కల్పనకు కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం



విశాలాంధ్ర-యలమంచిలి : నిరుపేద మహిళలకు ఉపాధి కల్పన నిమిత్తం బీసీ కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం 45 రోజులపాటు యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో ఇచ్చేందుకు దరఖాస్తులు ఆన్లైన్లో 22 వరకు చేసుకోవచ్చని మున్సిపల్ కమిషనర్ బాకూరి ప్రసాదరాజు తెలియజేశారు. శిక్షణ కాలం పూర్తయిన తర్వాత ఉచిత కుట్టు మిషన్లు ఇచ్చి మహిళలు వారు అంతట వారు జీవనోపాధి చేసుకునే విధంగా బ్యాంకు వారితో మాట్లాడి స్వల్పకాలిక లోన్లు కూడా ఇప్పించే ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని బీసీ కులాల మహిళలు సద్వినియోగ పరుచుకోవాలని ప్రసాద్ రాజు కోరారు.

వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-వి.మాడుగుల : వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మాడుగుల మండల వ్యవసాయాధికారి ఎం.వాసుదేవరావు కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ పథకంలో భాగంగా 2024-2025 ఆర్థిక సంవత్సరంకు గాను మండలానికి ఈ కింది పరికరాలు రాయితీపై అందించడం జరుగుతుందన్నారు. బ్యాటరీ స్ప్రేయర్లు 25, పవర్ స్ప్రేయర్లు 13, బ్రష్ కట్టర్ 1, పవర్ టిల్లర్లు 2, పవర్ వీడర్ 1, రొటోవేటర్ 1, ట్రాక్టర్ అనుబంధ పరికరాలు 30 వచ్చాయన్నారు. కావున అవసరమైన రైతులు దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

బట్టలు దొంగ అరెస్టు

విశాలాంధ్ర-చోడవరం : చోడవరంలో బట్టలు దొంగతనం చేస్తున్నట్లు తమకు అందిన ఫిర్యాదు మేరకు గురువారం నేరస్తుడు ని పట్టుకున్నట్లు పోలీసులు తెలియజేశారు. చీడికాడ మండలం శిరిజాం గదబూరు గ్రామానికి చెందిన వ్యక్తి పల్సర్ బైక్ పై వచ్చి చోడవరంలో బట్టలు దొంగతనానికి పాల్పడుతున్నట్లు తెలిపారు. క్రైమ్ నెంబర్. 74/2025 కేసు లో ఫిర్యాదు దారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరిపి గురువారం పట్టుకొని రిమాండ్ కు పంపినట్లు పోలీసులు తెలియజేశారు.

రేఖా నెంబర్ 19/2025, తేది. 19.03.2025.

గ్రామ పంచాయతీ కార్యాలయము,
పాయకరావుపేట.

టెండర్ నోటీసు

అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట మండలం, పాయకరావుపేట గ్రామ పంచాయతీ పరిధిలో 2025-26 ఆర్థిక సంవత్సరమునకు పాయకరావుపేట గ్రామపంచాయతీకి అవసరమగు ఈ దిగువ నుదహరించిన సామాగ్రిని సరఫరా చేయుటకు షీల్డ్ టెండర్లు సదరు పనికి ఎదురుగా చూపబడిన టెండరు దరావత్తును ఏ జాతీయ బ్యాంకునందైన పంచాయతీ కార్యదర్శి వారి పేరున జారీ కాబడిన డిడి జతపరచి తే 25.03.2025ది మంగళవారం ఉదయం 11.00 గం.ల నుండి మధ్యాహ్నం 1.00 వరకు షీల్డ్ టెండరులను గ్రామ పంచాయతీ కార్యాలయము నందు టెండర్ల కోసం కేటాయించబడిన టెండరు బాక్సులో వేయవలెను. అప్పటివరకు దాఖలుకాబడిన టెండర్లను అదేరోజు మధ్యాహ్నం గం. 3.00లకు అప్పటికీ హాజరుగా వున్న టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును.

1) పాయకరావుపేట గ్రామ పంచాయతీకి 2025-26 ఆర్థిక సం.నకు అవసరమగు ప్రజారోగ్య పారిశుధ్య సామాగ్రి మరియు క్రిమి సంహారక మందులు సరఫరా చేయుటకు అధీకృత డీలర్ల నుండి టెండర్లు కోరడమైనది. 5,000/-
2) పాయకరావుపేట గ్రామ పంచాయతీకి 2025-26 ఆర్థిక సం.నకు అవసరమగు మంచినీటి సరఫరా సామాగ్రి సరఫరా చేయుటకు అధీకృత డీలర్ల నుండి టెండర్లు కోరడమైనది. 5,000/-
3) పాయకరావుపేట గ్రామ పంచాయతీకి 2025-26 ఆర్థిక సం.నకు వీధి లైట్లు నిర్వహణ, అవసరమగు సామాగ్రి సరఫరా చేయుటకు అధీకృత డీలర్ల నుండి టెండర్లు కోరడమైనది. 5,000/-

షరతులు :-

1. గ్రామ పంచాయతీకి సరఫరా చేసిన సామాగ్రి నాణ్యమైనదై యుండవలెను. అట్లు నాణ్యత తగ్గినట్లు కనుగొనిన సామాగ్రిని తీసుకొనుటకు నిరాకరించబడును.
2. ఆర్డరు చేసిన సామాగ్రిని టెండరుదారుడు స్వంత ఖర్చులతో గ్రామ పంచాయతీకి అందించవలెను.
3. సరఫరా కాబడిన సామాగ్రి బిల్లు ప్రాప్తికి గల మొత్తములను గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి సంబంధిత సరఫరా ఏజెన్సీకి ఈ గ్రామ పంచాయతీ నిధుల నుండి చెల్లింపులు చేయబడును.

(సం) యల్.ఏ. శివరామమ్
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ-పాయకరావుపేట.

-// అసలుకు సరైన నకలు//-

దీని నకలు గ్రామ పంచాయతీ కార్యాలయ నోటీసు బోర్డు నందు మరియు ముఖ్య ప్రదేశాలలో అతికించడమైనది.

విశాలాంధ్ర అనకాపల్లి
పేజి : 2
శుక్రవారం 21, మార్చి 2025

ఈనెల 24న సాంబమూర్తి ఆలయ 5వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-మునగపాక: మేజర్ పంచాయతీ మునగపాక వల్లపువీధి లోని సాంబమూర్తి ఆలయ 5వ వార్షికోత్సవం ఈ నెల 24న జరగ నుంది.రెండు రోజుల పాటు వేడుకలు జరగనున్న నేపథ్యంలో ముందు రోజు ఉత్సవ రాట వేయనున్నారు.ఈ సందర్భంగా అన్నమయ్య కీర్తనల ఆలాపన,మహిళల కోలాటం,భరతనాట్యం ఉంటాయని ఆలయ కమిటీ చైర్మన్ బూడిద శ్రీనువాసరావు తెలిపారు.24న సోమవారం ఉదయం 10 గంటలనుండి శ్రీ సాంబమూర్తి వారి కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగినని కావున భక్తులందరూ పాల్గొనవలసిందిగా శ్రీనివాసరావు కోరారు.

శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న పంచకర్ల వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-సబ్బవరం : అంతకాపల్లి గ్రామ పంచాయితీ గ్రామ ప్రజలు ఆరాధ్యదైయమైన శ్రీముత్యాలమ్మ తల్లి అమ్మవారి మారువారం పండగ సందర్భంగా అమ్మవారికి గురువారం ఉదయం 5 గంటల నుండి ధూప, దీప, నైవేద్యాలతో, ప్రత్యేక పూజలు ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు నిర్వహించారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సోదరుడు పంచకర్ల వెంకటేశ్వరావు ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు వెంకటేశ్వరరావు ను ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటం జ్ఞాపక ను అందజేశారు. అనంతరం సబ్బవరపు సన్యాసిరావు ఆర్థిక సహాయంతో నిర్వహించిన అన్న సమారాధన ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఇందల వెంకటరమణ, బలిరెడ్డి అప్పారావు, సాలాపు వెంకటేశ్వరరావు, కర్రీ కనకరాజు, మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మి నాయుడు, సీనియర్ నాయకులు రొంగలి దేముడు బాబు, సబ్బవరపు నరసింహమూర్తి, సబ్బవరపు రమణ,రాంబాబు ,బంతికోళ్ల పద్మ, సబ్బవరపు సూర్యనారాయణ, పల్లా రమణ, గోంప దేముడు, కే. సూర్యనారాయణ, ఎస్ ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

'మా ఊరి వెంకన్న' చిత్రం షూటింగ్ పూర్తి

- చిత్ర నిర్మాత వెలవలపల్లి కోటేశ్వరశర్మ

విశాలాంధ్ర -మునగపాక: గ్రామీణ ప్రాంత వాతావరణంలో భక్తి మరియు ప్రేమతో పాటు రైతు ఎదురుకుంటున్న సమస్యలు ప్రధాన అంశాలుగా రూపుదిద్దు కున్న చిత్రం "మా ఊరి వెంకన్న" అని అతి త్వరలో రిలీజుకు సిద్ధంగా ఉందని,చిత్ర నిర్మాత వెల్లవల్లపల్లి కోటేశ్వర శర్మ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ యజ్ఞ శ్రీ ఆధ్యాత్మికం బ్యానర్ పై నూతన నటి నటులు,జబర్దస్త్ టీమ్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రం డాక్టర్ గోపికృష్ణ దర్శకత్వంలో గ్రామీణ వాతావరణ నేపథ్యంలో, హాస్యం, భక్తి, ప్రేమ, ప్రధాన అంశాలతో నిర్మించబడుతున్న ఈచిత్రంలో ప్రతి సన్నివేషం ప్రేక్షుకులను ఆకట్టుకునేలా ఉంటుందని, అత్యంత ప్రతిష్టాత్మకంగా రుపుద్దుకుంటున్న ఈ చిత్రానికి ఫైట్ మాస్టర్గా బిల్డర్ అప్పారావు, కెమెరామెన్గా డీజే సంతోష్, ఎడిటర్గా శ్యాంకుమార్, మ్యూజిక్ డైరెక్టర్గా శ్రీవెంకట్ పనిచేయడం జరిగిందని, నిర్మాతగా కోటేశ్వర శర్మ మరియు అమేజాన్ ప్రైమ్ సమర్పణలో భక్తి మరియు ఎమోషనల్ జోనార్లో నిర్మచింబడుతున్న ఈ చిత్రం వైజాగ్ పరిసర ప్రదేశాల్లో షూటింగ్ చేసుకుంటూ, అతి త్వరలో ప్రేక్షుకుళముందుకి రానుంది అని కోటేశ్వరశర్మ తెలిపారు.

అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన సదస్సు

నవచేతన నూతన విద్యపై అంగన్వాడీలకు శిక్షణ

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట : ఐసిడిఎస్ ప్రాజెక్ట్ రావికమతంపరిధిలో ఉన్న రావికమతం రోలుగుంట బుచ్చయ్యపేట చోడవరం మండలంలో మార్చి 20 నుంచి 22 వరకు అంగన్వాడి కార్యకర్తలకు పోషన్ బి పడా యి బి. ఆదర్శల మరియు నవచేతన వంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించ బడునని ఐసిడిఎస్ పిఓ ఎస్ పుష్ప దేవి తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా బుచ్చయ్య పేట మండలం విజయరామరాజుపేట జడ్పీహెచ్ఎస్ స్కూల్లో గురు వారం ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పిఓఎస్ పుష్ప దేవి మాట్లాడుతూ చిన్నారులకు అందించే పోషకాహార వినియోగం వారి ఏదుగు ద లకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మూడు రోజులు పాటు ఈ శిక్షణ ఇవ్వబడుతుందని జీరో నుంచి మూడు సంవత్సరాల లోపు చిన్నారుల ఎదుగుదల అలాగే మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల పిల్లల అభివృద్ధిపై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజరాజేశ్వరి. సంతోషి, రత్నం తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర

సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు

విశాలాంధ్ర -గొలుగొండ : జాతీయ ఉపాధి హామీ పథకంలో కూలీలకు 200 రోజులు పనులు కల్పించి రోజుకు 600 రూపాయలు కూలి చెల్లించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం గొలుగొండ మండలం లో అడ్డరలోవ, శుద్దలపాలెం ఎన్ గదబ పాలెం, జోగుంపేటలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ముందుగా విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా విద్యుత్ బిల్లులను దగ్ధం చేశారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు జీడి మామిడిపంటలుకు అగ్గి తెగులు సోకి దిగుబడును తగ్గిపోయే అన్నారు. జీడి రైతులకు ప్రభుత్వమే ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించి బస్తాకు 16 వేల రూపాయలు ధర కల్పించాలని వాటిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నారు. ఉపాధి హామీ పథకం కూలి పనులు 200 రోజులకు పెంచి రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు మండల కార్యదర్శి ఎం రాజు శివ బన్నేష్, జోగురాజు తదితర సిపిఎం పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొన్నారు .

ఘనంగా శ్రీ పరదేశిమాంబ అమ్మవారి ఆలయ మొదటి వార్షికోత్సవం

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని ఆదిరెడ్డిపాలెం గ్రామ దేవత శ్రీ పరదేశిమాంబ అమ్మవారి ఆలయం మొదటి వార్షికోత్సవం ఉత్సవ కమిటీ నిర్వహకులు, గ్రామ పెద్దలు, ప్రజలు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఐదు గంటల నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.బారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.పెదనాయుడుపాలెం గ్రామ%శీ% పోతల వారి కుటుంబ సభ్యులు అమ్మవారికి సారీ తీసుకొచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొటాన రాము, కొటాన అప్పారావు,ఆదిరెడ్డి రమణ. బైలపూడి దేముడు,గొర్లి కనక%శీ%, కొటాన కోటయ్య, ఆదిరెడ్డి పోతురాజు, మద్దు సూర్య నారాయణ, కొటాన కోటేశ్వరరావు, కొటాన రమణ, కొటాన దేముడుబాబు, సబ్బవరపు పైడం,కొటాన ఆనంద్, బైలపూడి అచ్చయ్య, బైలపూడి శ్రీరామ్, కోటాన కనకారావు పాల్గున్నారు.

మురుగునీరు పోయే దారేది ...!

ధోనివారి వీధి ప్రజలు గోడు పట్టించుకునేదేవరు..?

విశాలాంధ్ర-అచ్యుతాపురం : మత్స్యకార గ్రామమైన పూడిమడక శివారు కడపాలెం గ్రామం ధోనివారి వీధిలో మురుగునీరు పోయే దారి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురుగునీళ్లు తొక్కుకుంటూ ఇళ్లల్లోకి వెళ్ళవలసి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరు వలన దోమలు విపరీతంగా పెరిగిపోయి విష జ్వరాలు బారిన పడిపోయే అవకాశం ఉందని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . పలు సార్లు అధికారులకు , స్థానిక ప్రజాప్రతినిధులకు చెప్పిన ఎలాంటి ప్రయోజనం లేదని వాపోతున్నారు . తమ గురించి పట్టించుకునే వారే లేరని మహిళలు అంటున్నారు. ఇప్పటికైనా రోడ్లపై మురుగునీరు నిలవ లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా మరిడిమాంబ తీర్థ మహోత్సవం

విశాలాంధ్ర-వి. మాడుగుల : మాడుగుల ఖండివరం వెళ్లే దారిలో వెలసియున్న శ్రీమరిడిమాంబ తీర్థ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. మాడుగుల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అమ్మవారిని దర్శించుకోవడం. అనంతరం జిల్లా స్థాయి ఎడ్ల పరుగు పందెములు ఏర్పాటు చేసి గెలిచిన ఎడ్ల పందాలకు బహుమతులు అందించారు.

ఎస్సీ వర్గీకరణలో రెల్లి కులస్తులకు న్యాయం చేయాలి

రాష్ట్ర రెల్లి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు భూపతి అప్పారావు

విశాలాంధ్ర-సబ్బవరం: రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు కృషిచేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు రాష్ట్ర రెల్లి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు, అనకాపల్లి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు భూపతి అప్పారావు తెలిపారు. మండలంలోని మల్లునాయుడు పాలెం ఎస్. సి కాలనిలో భూపతి అప్పారావు ఆధ్వర్యంలో రెల్లి కులస్తులతో గురువారం నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీల వర్గీకరణకు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నెరవేర్చడంలో ముందుండి రంజన్ మిశ్రా ఏక సభ్య కమిషన్ నిర్వహించి, శాసనసభ ఉప సంఘం ద్వారా అధ్యయనం చేసి, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదించడం శుభపరిణామం అన్నారు. అయితే గతంలో చంద్రబాబు నాయుడు 1999- 2000 సంవత్సరంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అప్పటి వర్గీకరణలో ఎస్సీలను ఏ, బి, సి, డి లుగా నాలుగు గ్రూపులుగా విభజించి సమన్యాయం చేశారన్నారు అయితే ప్రస్తుత వర్గీకరణలో ఎస్సీలను మూడు గ్రూపులుగా విభజించి ఎస్సీ-ఏ గా రెల్లి ఉప కులాల గ్రూపును, ఎస్సీ- బీ గా మాదిగ ఉప కులాల గ్రూపును, ఎస్సి-సి గా మాల ఉప కులాల గ్రూపును విభజించి, రెల్లి గ్రూపు ఉప కులాలకు అన్యాయం చేశారని, దీనిని శాసనసభ ఉప సంఘం పునః పరిశీలించి గతంలో మాదిరిగా ఎస్సీలను నాలుగు గ్రూపులుగా విభజించి ఎస్సీ -ఏ కు ఒక శాతము,మాదిగ ఎస్ సి- బి కి 6 శాతం,మాల ఎస్సీ-సి కి ఏడు శాతం, అది ఆంధ్ర ఎస్సీ -డి నకు ఒక శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని ఆయన కోరారు. ప్రస్తుత ఎస్సీ వర్గీకరణ లో మూడు గ్రూపులు చేయడం తో రెల్లి ఉప కులాలకు నష్టం వాటిల్లిందని, గతంలో ఉన్న ఎస్. సి- డి గ్రూప్ నకు చెందిన ఆదిఆంధ్రను రెల్లి గ్రూపులో విలీనం చేయడం అలాగే బేడ, బుడగ, జంగం కులాలను రెల్లి గ్రూపులో కలపడానికి ప్రతిపాదన చేయడం తగదన్నారు. అందువల్ల గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు మరోసారి ఈ వర్గీకరణ బిల్లుపై పునః పరిశీలించి గతంలో మాదిరిగా ఎస్సీలను ఏ,బి,సి,డి లు గా విభజించి, గతంలో వలే రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే రెల్లి ఉపకులాలకు రెల్లి కార్పొరేషన్ ను కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.రెల్లి ఉపకులాలకు జనాభా ప్రాతిపదికన సమన్యాయం జరగలేదని వాపోయారు. రెల్లి ఉపకులాల జనాభా ను ఆన్లైన్లో జనాభా జాబితాలో చేర్చాలని, రాజకీయ పదవుల్లో ప్రాతినిధ్యం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రెల్లి ఉప కులాలకు సమాన్యాయం జరిగేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో సంఘ నేతలు వి. సింహగిరి, వి ఆంజనేయులు, వి. నూకరాజు, బొర్రా నూకరాజు,ఎస్ త్రినాథరావు, వి. లక్ష్మణరావు,బి. రాంబాబు, సింగంపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

తులసినగర్‌లో నూతనంగా 63 కె.వి ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం

విశాలాంధ్ర -యలమంచిలి : మున్సిపాలిటీలోని తులసి నగర్, గవరపేటలో నూతనంగా 63 కె.వి ట్రాన్సఫార్మర్ మున్సిపల్ చైర్ పర్సన్ పిల్ల రామకుమారి చైతు మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తులసి నగర్, గవరపేటలో లోవల్టేజ్ సమస్య ఉండేదని ఇప్పుడు 63 కేవీ ట్రాన్సార్మర్ ఎక్కడ ఏర్పాటు చేయడం వల్ల ఈ సమస్య తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు ఏఈ కనకరాజు, లైన్ ఇన్స్పెక్టర్ లైన్మెన్లు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ భవనంలో నాగుపాము కలకలం

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట : మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ భవనం విష సర్పాలకు నిలయంగా మారింది. గురువారం రికార్డు రూముల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు ఏపీవో సమక్షంలో సిబ్బంది సోషల్ ఆడిట్ నిమిత్తం రికార్డులు పరిశీలిస్తుండగా ఆకస్మాత్తుగా రికార్డుల్లో నుంచి నాగుపాము రావడంతో ఉలిక్కిపడిన సిబ్బంది తృటిలో తప్పించుకుని కేకలు వేయడంతో దగ్గరలో ఉన్న వ్యక్తి వచ్చి పామును చంపేశారు దీంతో ఊపిరి పీల్చుకున్న ఉపాధి హామీ సిబ్బంది ప్రభుత్వం తమకు కనీస సౌకర్యాలు కల్పించాలని నిత్యం ఇదేవిధంగా విష సర్పాల బెడదతో ఇబ్బందులు పడుతున్నామని కనీసం మరుగుదొడ్డి సౌకర్యం కూడా లేదని ఆఫీస్ రికార్డుల భద్రపరుచు కోవడానికి రికార్డు రూములు కూడా లేక పోవడంతో కాన్ఫరెన్స్ హాల్లో కిటికీల సరిగా లేకపోవడంతో విష సర్పాలు ప్రవేశిస్తున్నాయని స్థానిక ఏపీవో వరహాల బాబు తెలిపారు ఇకనైనా ప్రభుత్వం మరియు జిల్లా అధికారులు స్పందించి ఉపాధి హామీ సిబ్బందికి తగిన సౌకర్యాలు కల్పించాలని కోరారు.

కె.జి.బీ.వీ.ల్లో ప్రవేశానికి ధరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-చోడవరం : కె.జి.బి.వి. ల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6, 11 తరగతుల్లో ప్రవేశానికి మరియు 7,8,9,10,12 తరగతుల్లో మిగిలిన సీట్లు భర్తి కు బాలికలు నుండి ఆన్లైన్ లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సమగ్ర శిక్ష ఎస్.పి.డి బి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆన్లైన్ దరఖాస్తులు మార్చి 22 నుండి ఏప్రిల్ 11 వరకు అందుబాటులో ఉంటాయన్నారు. అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాప్ అవుట్స్ (బడి మానేసిన వారు), ఎస్సీ, ఎస్టీ, బీ.సీ, మైనారిటీ, బిపిఎల్ శ్రేణులకు చెందిన బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కొరకు పరిగణింపబడతాయని తెలియజేశారు. దరఖాస్తులను హెచ్ టి టిపిఎస్ // ఏపీకేజీబీవీ. ఏపీ సిఎఫ్ఎస్. ఇన్ సైట్ ద్వారా పొందవచ్చునని తెలియజేశారు.

23వ తేదీన మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-గజపతినగరం : ఈనెల 23వ తేదీన మండల సర్వసభ్య సమావేశం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జరుగుతోందని ఎంపీడీవో బి కళ్యాణి ఒక ప్రకటన ద్వారా విలేకరులకు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

రీ సర్వేకు సంబంధించి గ్రామసభ నిర్వహణ

విశాలాంధ్ర-తెర్లాం : మండలంలో గురువారం ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్టులో భాగంగా తహశీల్దార్ హేమంత్‌కుమార్ ఆధ్వర్యంలో లోచర్ల గ్రామంలో రీ సర్వేకు సంబంధించి గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభలో రెవెన్యూ డివిజన్ అధికారి, బొబ్బిలి, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ పరిశీలకులు, గ్రామ రెవెన్యూ అధికారి మరియు గ్రామ సర్వేయర్‌లు పాల్గొన్నారని తహసీల్దార్ హేమంత్ కుమార్ విలేకర్లతో తెలిపారు.

వేలం పాటలకు నోచుకోని పంచాయితీ దుకాణాలు

- చేతులు మారుతున్న దుకాణాలు
- పంచాయతీ ఆదాయానికి గండి

విశాలాంధ్ర-పాయకరావుపేట : పాయకరావుపేట మేజర్ పంచాయతీకి చెందిన దుకాణాలు ఏళ్ల తరబడి వేలం పాటలకు నోచుకోవడం లేదు. దీని కారణంగా పంచాయితీ ఆదాయానికి గండి పడుతుంది. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో పంచాయతీకి చెందిన 15 దుకాణాలు ఉన్నాయి. ఈ దుకాణాలకు మూడేళ్లకు ఒకసారి వేలం పాటలు నిర్వహించి, పంచాయితీకి ఆదాయం సమకూర్చాల్సి ఉంది. అయితే గత 15 ఏళ్లుగా వేలం పాటలు నిర్వహించడం లేదు. మూడేళ్లకు ఒకసారి ఉన్న అద్దెలకు కొంత మేర పెంచి రెన్యువల్ విధానంలో కొనసాగిస్తున్నారు. దీంతో పంచాయతీకి వేలం పాటలు, అద్దెలు రూపేణా రావలసిన ఆదాయానికి గండి పడుతుంది. అంతేకాక పంచాయితీ వద్ద గతంలో వేలంపాటలో దుకాణం పొందినవారు ఇతరులకు వేల రూపాయలకు అద్దెలకిచ్చి ఆదాయం సమకూర్చుకుంటున్నారు. పంచాయితీకి మాత్రం నామమాత్రపు అద్దెలు చెల్లిస్తూ ఇతరుల వద్ద ఎక్కువ మొత్తంలో అద్దెలు తీసుకుంటున్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన ఒక మద్యం దుకాణం పంచాయతీ దుకాణంలోకి మార్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. దీనికిగాను సుమారు రూ. 50 వేలు అద్దె చెల్లించుకునేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. దీనినిబట్టి చూస్తే ఇక్కడ వ్యాపారాలు చేసుకునేందుకు దుకాణాలు ఎక్కువ అవసరంగా ఉన్నట్లుగా భావించవచ్చు. అయితే మూడేళ్లకు ఒకసారి దుకాణాలకు వేలంపాటలు నిర్వహించాల్సిన పంచాయతీ అధికారులు దుకాణాల వ్యాపారులతో ఒప్పందం కుదుర్చుకొని పెద్ద మొత్తంలో నగదు బదిలీలు జరిగినట్లు బాహాటంగానే ఆరోపణ వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకుని పంచాయతీ దుకాణాలకు వేలంపాటలు నిర్వహించి ఆదాయం సమకూర్చుకోవాల్సి ఉంది. ఈ విషయమై పంచాయితీ ఇంచార్జ్ కార్యదర్శి అప్పల శివరామమ్ ను వివరణ కోరగా గత కొన్నేళ్లుగా పంచాయతీ దుకాణాలకు వేలంపాటలు నిర్వహించకుండా, ఉన్న అద్దెలకు కొంత పర్సంటేజ్ పెంచి అద్దెలు నిర్ణయించి, మరల వారికే రెన్యువల్ విధానంలోనే దుకాణాలు ఇస్తున్నట్లు తెలిపారు.

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావం అలమరుచుకోవాలి

జిల్లా విఆర్ ఓ సంఘం అధ్యక్షుడు సబ్బవరపు త్రినాధ రామకాసు

విశాలాంధ్ర -సబ్బవరం : ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సబ్బవరం మండలం, అంతకాపల్లి పంచాయతీ గ్రామ ప్రజలు ఆరాధ్య దైవమైన, భక్తులు కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా, అమ్మలగన్న అమ్మగా. శ్రీ ఆదిపరాశక్తి, శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి మారువరం పండగ మహోత్సవం పురస్కరించుకొని గురువారం ఉదయం అమ్మవారికి ధూప, దీప, నైవేద్యాలతో ఆలయ కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో భక్తులు ఆర్థిక సహాయంతో మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు, పులహార్ల ప్రసాదాలు ఉచితంగా పంపిణీ చేశారు. జిల్లా విఆర్వో సంఘం అధ్యక్షుడు సబ్బవరపు త్రినాథ రామకాసు, లక్ష్మీ ఎంటర్ప్రైజెస్ అధినేత చొక్కాకుల వెంకటరమణ ,గ్రామ సర్పంచ్ సబ్బవరపు నారాయణ మూర్తి, వైస్ ఎంపీపీ చొక్కాకుల గోవింద్, మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాలనాయుడు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మారువారం పండగ సందర్భంగా గోంప రమణ ఆర్థిక సహాయం తో నిర్వహించిన భారీ అన్నసంతర్పణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా త్రినాధ రామకాసు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావం అలవర్చుకొని, భక్తిభావం పెంపొందించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని, వర్షాలు బాగా పడి పంటలు బాగా పండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సబ్బవరపు దేముడు బాబు , ఉప సర్పంచ్ గొర్లి అప్పారావు, గ్రామ పెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

దిక్కు, ముక్కు లేని మార్కెట్ యార్డ్ పనులు

నిరుపయోగంగా ఏడు ఎకరాల ప్రభుత్వ స్థలం

విశాలాంధ్ర-చీపురుపల్లి : అనుకున్నది ఒక్కటి అయింది మరొకటి అన్న సామెత మాదిరిగా చీపురుపల్లి ప్రాంతంలో పాలకుల పనితీరు దర్శనం ఇస్తుందంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్నరీతిలో ఏపార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పాలకులు ప్రభుత్వ పథకాలు పనులు ప్రారంభించి వారి జేబులు నిండిన వెంటనే ప్రజా ప్రయోజనార్థం ప్రారంభించిన పనులను సైతం గాలికి వదిలేస్తున్నారు. చీపురుపల్లి నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో పాలకుల పనితీరుని పలువురు దుమ్మెత్తి పోస్తున్నారు. పట్టణ నడిబొట్టు గల వ్యవసాయ మార్కెట్ యార్డ్ స్థలాన్ని గత తెలుగుదేశం పార్టీ అధికారులు ఉండగా అప్పటి ఎమ్మెల్యే మాజీ మంత్రి కిమిడి మృణాళిని చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి కేటాయించడం జరిగింది. మార్కెట్ యార్డ్ చేసిన ప్రభుత్వ ఆసుపత్రి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రజలకు అవసరమైన వైద్య సేవలతో పాటు ఆసుపత్రిని కూడా 100 పడుకుల ఆసుపత్రిగా అభివృద్ధి చెందడానికి అధికారులు సైతం ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇంతవరకు పాలకుల పనితీరు బాగానే ఉన్నప్పటికీ ఇక్కడినుండి చీపురుపల్లి గరివిడి పట్టణాల మధ్య అగ్నిమాపక కేంద్రం వెనుక భాగంలో వ్యవసాయ మార్కెట్ ని తరలించి మార్కెట్ యార్డ్ నిర్మాణానికి పనులు ప్రారంభించారు. నామ మాత్రం మార్కెట్ యార్డ్ నిర్మాణాన్ని గాలికి వదిలేయడంతో పాలకుల పనితీరుని దుయ్య బడుతున్నారు. మార్కెట్ యార్డ్ కార్యాలయంతో పాటు గోదాముల నిర్మాణాలకు అదే ప్రాంతంలో సుమారు 7.4 ఎకరాల విలువైన భూమిని అప్పటి ప్రభుత్వం కేటాయించింది. సుమారు 5.5 కోట్లు నిధులు కేటాయించి ఎంతో ఆదర్శ మార్కెట్ యార్డ్ నిర్మాణమునకు శంకుస్థాపనలు జరిపి పనులు కూడా ప్రారంభించారు. ఈ దశలోనే మార్కెట్ యార్డ్ భవనాన్ని మాత్రమే నిర్మించి మిగిలిన పనులకు ఎన్నికల కోడ్ పేరుతో బుట్ట దాఖలు చేశారు. తరువాత ప్రభుత్వం, అధికా రులు వచ్చినప్పటికీ నిర్లక్ష్యంగా వదిలేసిన మార్కెట్ యార్డ్ పనుల పైన కనీసం దృష్టి సారించకపోవడంతో ఆ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే మాదిరిగా ఉండిపోయాయి. ఇదిలా ఉండగా ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహిస్తున్న మార్కెట్ యార్డు స్థలంలో గోడౌన్ కూడా నిర్వహిస్తున్నారు. భవిష్యత్తులో చీపురుపల్లి ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయుటకు ప్రణాళిక కూడా సిద్ధం కావడం గమనాహరం. ఈ పనులు ప్రారంభం జరిగితే ప్రస్తుతం ఆ స్థలంలో నిర్వహిస్తున్న మార్కెటింగ్ కూడా తొలగించవలసి ఉండడంతో గోదాముల నిర్వహణ ప్రశ్నార్థకం మారింది. అగ్నిమాపక కేంద్రం వెనుక భాగంలో 7.5 ఎకరాల స్థలంలో గోడౌన్ల పూర్తిస్థాయిలో నిర్మాణం జరిపి తరువాత ప్రస్తుతం నిర్వహిస్తున్న గోడౌన్ల ను తరలించాలని పలువురు సూచిస్తున్నారు. చీపురుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం నియామకము జరిపిన తర్వాత మార్కెట్ యార్డ్ పనులకు మోక్షం కలుగుతుంది అంటూ రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

బాలికల సంరక్షణ, అభ్యున్నతికి వాత్సల్య కార్యక్రమం ఎంతో ప్రయోజనకరం

విశాలాంధ్ర-విజయనగరం : బాలికల సంరక్షణ, అభ్యున్నతికి వాత్సల్య కార్యక్రమం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. వాత్సల్య కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని మహిళలకు వివరిస్తూ సచివాలయ కార్యదర్శులు అవగాహన కల్పిస్తున్నారు. విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో ఉమెన్ ప్రొటెక్షన్ పోలీస్ ఆధ్వర్యంలో ప్రతి సచివాలయ పరిధిలో వాత్సల్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ ప్రధానంగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాలు అరికట్టడం, అనాధ పిల్లలను గుర్తించడం, బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించడం, కర్మగారాలు ఇతర చోట్ల బాలికలు పనిచేస్తున్నట్లు అయితే గుర్తించడం, లైంగిక వేధింపులు గురికాకుండా చూడడం వంటి అంశాలపై ఉమెన్ ప్రొటెక్షన్ పోలీసులు మహిళలకు చైతన్యం కల్పిస్తున్నారన్నారు. బాల్య వివాహాలు చేసినట్లయితే అందుకు ప్రోత్సహించిన వారు కూడా శిక్షార్హులే అవుతారని తెలిపారు.

విద్యుత్తు ట్రూఆప్ చార్జీలు రద్దు చేయాలని విద్యుత్ బిల్లులు దహనం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విద్యుత్ ట్రూఆప్ చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎల్బీజీ నగర్ 46 వ వార్డు లో విద్యుత్ బిల్లులు దహనం కార్యక్రమం జరిగింది. ఇందులో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి రమణమ్మ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఎటువంటి విద్యుత్ చార్జీలు పెంచమని చెపుతూనె ట్రూఆప్ చార్జీలు, పేరు తో ఇప్పటికే 17 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారాలు చేసిందన్నారు మరల ఇప్పుడు సేకి ఒప్పందం ప్రకారం విద్యుత్ భారాలు ప్రజలపై వేయడం దుర్మార్గం అని తక్షణమే సేకి ఒప్పందం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే మరో విద్యుత్ ప్రజా పోరాటంగా మారుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు రమణ, శాఖా కార్యదర్శిలు ఆర్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

దోమల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం

విశాలాంధ్ర-విజయనగరం : నగరంలో దోమల నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నామని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. ప్రతి వీధిలో యాంటీ లార్వా ఆపరేషన్ ప్రక్రియలను నిర్వహిస్తున్నామని చెప్పారు. అలాగే రోజుకు ఒక డివిజన్ చొప్పున ఫాగింగ్ యంత్రాలతో దోమలను నిర్వీర్యం చేస్తున్నామన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయించి దోమల వృద్ధి కేంద్రాలను నశింప చేస్తున్నామన్నారు. ప్రజలు కూడా మరింత చైతన్యవంతులై ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించాలని పరిసర ప్రాంతాలలో నీరు నిలవ లేకుండా చూడాలని చెప్పారు. ఎక్కడైతే నీరు నిలవ ఉంటుందో అక్కడ దోమలు వృద్ధి కేంద్రాలు తయారవుతాయని చెప్పారు. దోమల నిరోధానికి ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలని చెప్పారు.